# వ్యాప్తి నిరోధం మరియు నిరాయుధీకరణ పై భారత్-జపాన్ సంప్రదింపులు

ఆగష్టు 26, 2016

1. వ్యాప్తి నిరోధం మరియు నిరాయుధీకరణ పై భారత్-జపాన్ మధ్య 5 వ విడత సంప్రదింపులు న్యూ ఢిల్లీ లో ఆగష్టు 23, 2016 న జరిగాయి. భారత పక్షానికి విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శి (నిరాయుధీకరణ & అంతర్జాతీయ భద్రతా అంశాలు), శ్రీ అమన్ దీప సింగ్ గిల్ నేతృత్వం వహించగా, జపాన్ పక్షానికి జపాన్ విదేశాంగ శాఖలోని డైరెక్టర్ జనరల్, నిరాయుధీకరణ, వ్యాప్తి నిరోధం మరియు సైన్సు విభాగం, అంబాసిడర్ కజుతోషి ఐకవ నేతృత్వం వహించారు.

2. సంప్రదింపులలో, ఇరు పక్షాలు నిరాయుధీకరణ మరియు వ్యాప్తి నిరోధం కు సంబంధించిన అనేక అంశాలపై అభిప్రాయాలు పంచుకొన్నారు. సంప్రదింపుల తదుపరి విడత టోక్యో లో చోటు చేసుకుంటుంది.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 26, 2016